○ కథ

# సన్మానం

– నామాల రవీందర్

పేపర్.... పేపర్....హుషారుగా అరుస్తూ సైకిల్ తొక్కుతున్నాడు పేపర్ బోయ్. ఎంతో సేపు నుండి పేపర్ కోసం ఎదురుచూస్తున్న నాగభూషణం పేపర్‌బోయ్ మీద ఎగురుతున్నాడు....కోపంతో పేపర్ అందుకొన్నా. 'కవి తిరుమల గిరికి సన్మానం' అనే వార్త చూడగానే.... ఆలస్యం అయితే అయింది గాని మంచి వార్త తెచ్చావు బాబు అని పేపర్ బాయ్‌ని మెచ్చుకున్నాడు...

ఒక్కోసారి ఏం చేయకపోయినా ఎంతో మెప్పు పొందుతాము. ఎంతో చేసినా అప్రదిష్టపాలవుతూ ఉంటాము...

ఇక్కడ పేపర్ బాయ్ విషయంలో అదే జరిగింది. పేపర్ సమయానికి అందించాలని అతడు పడ్డపాట్లు అన్నీ ఇన్నీ కాదు. అది గుర్తించని అతను కోపగించుకున్నాడు. పేపర్‌లో వచ్చిన వార్తలకు తనకు సంబంధమే లేదు అయినా మెచ్చుకున్నాడు.

ఎదుటి వ్యక్తుల నుండి ఎప్పుడు మెప్పులొస్తాయో... ఎప్పుడు వొప్పులొస్తాయో కూడా అర్థం కావడం లేదు అని అనుకుంటూ రయ్‌య్...మని దూసుకెళ్ళాడు.

నాగభూషణం ఎంత స్పీడుగా చదివాడో అంత స్పీడుగా పేపర్ పట్టుకొని తిరుమల గిరి ఇంటికెళ్ళాడు.

అప్పటికే వార్త చదివిన ఇరుగు పొరుగు స్నేహితులంతా గుమికూడి ఉన్నారక్కడ.

వారంతా తిరుమల గిరిని నానా మాటలతో హింస పెట్టిన వారే....ఇప్పుడు లేని మాటలు తెచ్చుకొని....అతడు మంచి కవి అవుతాడని నాకు ముందే తెలుసు అని ఒకాయన ...ఆ కలంలో ఇంతటి బలముందని ఆనాడే నేను చెప్పాను... మీరు విన్నారా..అని మరొకాయన ఇలా ఎవరికి తోచిన మాటలు వారే ఆ విధంగా కొలుస్తున్నారు..

ఆ మాటల వెల్లువలో తిరుమలగిరి పొంగిపోతున్నాడు.. 'రేపు రవీంద్ర భారతిలో సన్మానం' ఆ గుంపులో ఎవరో అన్నారు. తిరుమలగిరి ఆలోచనంతా రేపటి మీదే ఉంది.

రవీంద్రభారతి పెళ్ళి కూతురిలా అలంకరించబడి ఉంది. ఎంతోమంది పెద్ద పెద్దవాళ్ళు వస్తున్నారు. వారికి స్వాగతాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. ఆ ప్రాంతమంతా కోలాహలంగా ఉంది.

రయ్యిమంటూ దూసుకొచ్చింది ఓ కారు. అందుండి కవి తిరుమలగిరి దిగుతున్నాడు...జర్నలిస్టులు.. చిన్నా, పెద్ద మిగతా వారందరూ చుట్టుముగారు. వారందరిని విడగొట్టేందుకు పోలీసు వారికి పదిహేను నిమిషాలు పట్టింది.



జీన్స్‌పాంట్ పై టీ షర్ట్ టక్ చేసుకుని ఉన్నాడు. బహుశ మోడరన్ కవి కావచ్చు. అయినా కవి అవగానే లాల్చీ, పైజామా వేసుకోవాలి సంకకో సంచి తగిలించుకోవాలి అని ఎవరు చెప్పారు. అది మనం సృష్టించుకున్నదే కదా...

కవి తిరుమలగిరిని ద్వార తోరణాల వద్ద మంచి పువ్వులు చల్లుకుంటూ ఎందో హంగామాగా డయాస్ మీదికి తీసుకువచ్చారు.

ముఖంలో విజయగర్వం లాస్యమాడుతుండగా చేతులు జోడించి, హుందాగా స్టేజిపై చేతులు ఊపుతూ ఆసీనులయ్యారు. ఆడిటోరియంలో అంతమందిని చూసి లోలోన ఎంతో పొంగిపోతున్నాడు. సభకు అధ్యక్షత వహించిన పి.రమణారెడ్డి మాట్లాడుతూ సన్మాన గ్రహీత ఐన కవి తిరుమల గిరి తను రాసిన అక్షింతలు అనే కవితా సంపుటి అవిష్కరణ, అతనికి సన్మానం జరగడం అనేది ఈరోజు ప్రత్యేకం.


కవి గురించి చెప్పాలంటే అతను చిన్నతనం నుండి ఎంతో కృషి చేసి సాహిత్యంలో ఇంతటి పేరు సంపాదించాడు. ఇప్పుడు ఆవిష్కరణ జరగబోయే 'అక్షింతలు' కావ్యంలో ఒక్కొక్క కవిత జాతిని మేల్కొలిపేలా ఉంది. ప్రజలెదుర్కొనే సమస్యలు ఎంతో హృద్యంగా రాయగలిగాడు. అనుభవించినంత అందంగా కవితలను మలిచాడు. ఇంలా ఎందరో సభా పీఠంపై ఆసీనులైన పెద్దలు తమకు తెలియని విషయాలు కూడా జోడించి మరీ మాట్లాడారు.

'మున్నేరు ఆర్ట్ సంస్థ' అధ్యక్షుడు మాట్లాడుతూ కవి 'తిరుమలగిరి' గారిని ఎప్పటి నుంచో సన్మానం చేస్తామని అడుగుతున్నా నాకిలాంటివి ఇష్టముండదు అని ఎన్నో సార్లు మమ్మల్ని తిప్పి పంపించాడు. చివరిసారిగా 'అక్షింతలు' కవితా సంపుటి చాలా బాగుంది అని విని దాని ఆవిష్కరణ రోజే సన్మానం చేస్తామని ఎంతో బ్రతిమలాడగా చివరికి ఒప్పుకున్నాడు.

ఇప్పుడు సన్మాన గ్రహీత కవిరత్న బిరుదు పొందుతున్న శ్రీ తిరుమలగిరి గారు మాట్లాడుతారు అని ప్రక్కకు తప్పుకున్నాడు.

కవి తిరుమల గిరి మైకు ముందుకొచ్చి ఈరోజు జరుగుతున్న సన్మానం నాకు కాదు. తెలుగు కవిత్వానికి... ఇక్కడ ఇస్తున్న బిరుదు నాకు కాదు తెలుగు కవిత్వాన్ని ఆదరిస్తున్న ప్రజలకు...ఎందరో ప్రముఖులచే ప్రశంసలందుకుంటున్న కవిత్వం ఈరోజు ఈ సభా ప్రాంగణంపై ఉన్నది...

అవార్డుల కోసమో...బిరుదుల కోసమో రాస్తే అది కవిత్వం కాదు...ప్రజల కోసం ప్రజల్లో చైతన్యం



కోసం రాస్తున్నాను. నాది ప్రజా కవిత్వం. నేను రాసిన అక్షింతలు పుస్తకం నుండి మచ్చుకు ఒక కవిత చదువుతాను వినండి...

"అదిగో...అదిగదిగో
ఊరవతల ఉన్న చీకటి బ్రతుకులూ
మెల్కొనండి...మేల్కొనండి
మీరెక్కల కష్టాన్ని
అంగట్లో అమ్ముకుంటున్న
గుంట నక్కల తరిమికొట్టడానికి
మేల్కొనండీ....మేల్కొనండీ....
పారేసిన జీవితాలను....
పారేసిన జీవితాలను....మేల్కొనండీ....

తర్వాత ఏంటబ్బా రావడం లేదనుకుంటుండగా మధ్యలో నుండి ఒక వ్యక్తి లేచి –

"పారేసిన జీవితాలను
పాచి పనుల పందిట్లోనో
లామాంధుడి కౌగిట్లోనో
ధనమధాంధుడి సందిలల్లోనో
వెతుక్కోండి...వెతుక్కోండి
అంటుకుపోతున్న ఆకలి కడుపులను
గుంటలు పడుతు నీళ్లింకిన కళ్ళను
అరిచి అరిచి ఎండుకు పోతున్నా గొంతును
మీ ఆకలి కేకలు శ్రీమంతులకు వీణామృదం గాలు వాయించండీ....వాయించండి.."

కవితను పూరించాడు.

పుస్తకం ఇంకా ఆవిష్కరణ జరుగలేదు కదా ఈ కవిత నీకెలా తెలుసు అని వేదిక మంచి ఓ గొంతు ప్రశ్నించింది. కవితను పూరించిన ఆ వ్యక్తి....నా క్కొంచెం అవకాశం ఇస్తే వేదిక మీదికి వచ్చి రెండు మాటలు మాట్లాడుతాను అన్నాడు.

పర్మిషన్ ఇచ్చారు. 75 సంవత్సరా ఆ వృద్ధుడు మూడు కాళ్లతో వేదికను ఎక్కాడు. వయసు అంచుకు చేరినా గొంతు కంచులా ఉంది. మైకు రీసౌండ్‌తో గుయ్యోయ్‌మంటోంది. ఏభై సంవత్సరాల క్రితం అనుభవించి రాసిన కవిత్వం ఇది. ఆరోజుల్లో స్వాతంత్ర్య పోరాటం ముమ్మరంగా సాగుతున్న సమయం అచ్చు వేసేందుకు అనుకూలురు లేక. సరిగా డబ్బు లేక రాసింది రాసినట్టే పోతుండేది. ఎవరో కాదు...నేను....నేనే స్వయానా అనుభవించి రాసిన కవిత్వం...

ఇలా మున్నేరు, గన్నేరు అనే వుట్టగొడుగుల్లా వుట్టుకొచ్చిన సంస్థలు...డబ్బులున్న ఇలాంటి వాళ్ళు కొనుక్కుంటున్న బిరుదులు...డబ్బులిచ్చి చేయించుకుంటున్న సన్మానాలు ఇవి...వాళ్లను సన్మానించడానికి విచ్చేసిన పెద్దలు,వీక్షించడానికి వచ్చిన సభికులకు జరిగిన ఈ చిన్న అంతరాయానికి క్షమించి...కావాల్సిన తతంగాన్ని జరుపవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

"ఆగండి"...వేదికపై ఒక గొంతు పలికింది.

'ఆ వృద్ధుడు వెనుదిరిగి చూసాడు'

"మీ పేరు"

"రామచంద్రుడు"

"వాస్తవానికి ఈ సన్మానం మీకు...మీకు జర గాలి...ఇప్పటికీ మించిపోయింది లేదు. రండి..ఇలా కూర్చోండి..

"నో...నో...లేదు...లేదు...లేదంటే లేదు నా డబ్బులు తీసుకొని నన్నే మోసం చేస్తారురా... తిరుమలగిరి అరుస్తున్నాడు"

"ఏమండీ...ఏమండీ"కలగన్నారా తట్టి లేవుతోంది అతని భార్య సురక్ష

అవును రక్ష...అవును..

సన్మానం వద్దు...బిరుదు వద్దు..ఆవిష్కరణ అంత కన్నా లేదు. రేవు ఎవరైనా నాకోసం వస్తే...నేను లేనని చెప్పు

ఉదయం మీరిచ్చిన డబ్బు.. ఆ సంస్థ అధ్యక్షుడంట వచ్చి తీసుకెళ్ళాడు.

అయినా సరే మళ్ళీ వస్తే నేను లేనని చెప్పు ఎందుకండి సన్మానం వద్దంటున్నారు.

నీకు తెలియదు రక్షా..తెలియదు.

## గ్యారంటీ లేని రిలేషన్ షిప్!

ప్రేమ వ్యవహారానికీ ఎక్స్‌పైరీ డేట్ వుంటుందంటున్నాడు సుస్మితా సేన్ బాయ్‌ఫ్రెండ్, డైరెక్టర్ విక్రమ్ భట్. 'అసలు ఏ రిలేషన్‌షిప్‌కూ గ్యారంటీ వుండదు' అని జీవితాన్ని కాచి వడపోసిన రీతిలో మాట్లాడుతుంటే బాలీవుడ్ సినీ వరి శీలకులు ముక్కున వేలేసుకుంటున్నారు. కొంపదీసి ఈయనకూ, సుస్మితకూ చెడిందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నేను విక్రంతో కలసి వుంటున్నాను, కాని అతడిని పెళ్లెందుకు చేసుకోవాలి? అని ఇటీవల సుస్మితా సేన్ చేసిన వ్యాఖ్యలకు విక్రమ్ సమర్ధన ఇలా వుంది.



'సుస్మితా, నేను ఎంతగానో ప్రేమించుకుంటున్నాం! కలసి వుంటున్నాం. ఆమె మాటలకు అర్ధం భవిష్యత్తు గురించి మాకు తెలియదని చెప్పడమే!'. ఆమె మాజీ మిస్ యూనివర్స్ అన్న ఆకర్షణతో నేనామెతో సంబంధాలు కొనసాగించడం నిజం కాదు. అసలు ఒక అయిడియాతో ప్రేమించడం వుంటుందా? అంటున్నాడు విక్రం. 'పొద్దున్నే లేచి హాయ్! మిస్ యూనివర్స్! అని వళ్ళికిలిస్తూ వలకరించం కదా!' ఎలాంటి గ్లామరైనా వదిహేను రోజుల్లో పోతుంది 'అన్నాడు. 'సుస్మిత స్వీట్ గర్ల్! నా కెంతో ఆనందాన్నిస్తోంది' అని కామెంట్ వేశాడు విక్రం.